విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:172 | volume: 1, Issue:172 | మంగళవారం 20 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## యూఏఈ అధ్యక్షుడికి ఘన స్వాగతం



**న్యూఢిల్లీ:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్‌కు వచ్చిన సందర్భంగా విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతం పలికారు. తన సోదరుడిగా భావించే యూఏఈ అధ్యక్షుడి ఈ పర్యటన, భారత్–యూఏఈ మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. భారత్–యూఏఈ సంబంధాలు కేవలం దౌత్య పరమైనవే కాకుండా, పరస్పర విశ్వాసం, సహకారం, స్నేహంపై ఆధారపడి ఉన్నాయని మోదీ వ్యాఖ్యానించారు. యూఏఈ అధ్యక్షుడు భారత్‌తో ఉన్న సంబంధాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో ఈ పర్యటన స్పష్టంగా చూపుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, ఆర్థిక, వాణిజ్య, పెట్టుబడులు, వ్యూహాత్మక సహకారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరగనున్నాయని ప్రధాని తెలిపారు. భవిష్యత్తులో భారత్–యూఏఈ భాగస్వామ్యం మరింత బలపడేలా చర్చలు సాగనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూఏఈ అధ్యక్షుడి ఈ పర్యటన ఇరు దేశాల మధ్య స్నేహబంధాన్ని మరింత పటిష్టం చేస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## భారత్ పోలాండ్ సంబంధాల బలోపేతంపై కీలక చర్చల



**న్యూఢిల్లీ:** భారత్–పోలాండ్ ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ స్థాయి పరిణామాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోలాండ్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి రాడెక్ సికోర్స్కితో జరిగిన సమావేశం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత లోతుగా చర్చించేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ భేటీలో ఆర్థిక సహకారం, సాంకేతిక రంగం, రక్షణ రంగం, గనుల అభివృద్ధి, ప్రజల మధ్య సంబంధాలు, బహుళపక్ష వేదికలపై సహకారాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు జై శంకర్ వెల్లడించారు. ఇరు దేశాలకు పరస్పర ప్రయోజనకరమైన రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే అభిప్రాయానికి వచ్చామని పేర్కొన్నారు. భారత్–యూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలపడే దిశగా పోలాండ్ అందిస్తున్న మద్దతును ఈ సందర్భంగా జై శంకర్ అభినందించారు. యూరప్‌తో భారత వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తరించడంలో పోలాండ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో, ఇలాంటి ఉన్నత స్థాయి చర్చలు ద్వైపాక్షిక సంబంధాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తాయని, భవిష్యత్ సహకారానికి బలమైన పునాది వేస్తాయని కేంద్ర మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా సైనిక శక్తిపై దృష్టి



**న్యూఢిల్లీ:** ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత సాయుధ దళాల ఆధునీకరణ స్పష్టంగా కనిపిస్తోందని రక్షణ రంగ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త తరం యుద్ధ సామర్థ్యాన్ని ప్రతిబింబించే ఏకే–203, టావర్ ఎక్స్ తొంభై ఐదు, టీ–తొంభై ఒకటి వంటి తుపాకులు సైన్యంలో ప్రవేశించడం, దళాలు మరింత సమరసన్నద్ధంగా మారుతున్నాయనే సంకేతాలుగా పేర్కొంటున్నారు. అయితే, వ్యక్తిగత రక్షణ ఆయుధాల విషయంలో సైనికుల వద్ద ఛాతీపై లేదా కాళ్లకు అమర్చే హోల్స్టర్లలో ఆధునిక పిస్టళ్లు కనిపించకపోయినా, అది పెద్ద నిరాశ కాదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా యుద్ధ సామర్థ్యం, సమగ్ర భద్రతే కీలకమని వారు స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రదర్శితమైన ఆయుధాలు, శిక్షణ, క్రమశిక్షణ భారత సాయుధ దళాలు ఆధునిక యుద్ధాలకు సిద్ధంగా ఉన్నాయనే నమ్మకాన్ని బలపరుస్తున్నాయని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఎన్‌డీఆర్ఎఫ్ రైజింగ్ డే సందర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు



**న్యూఢిల్లీ:** జాతీయ విపత్తు స్పందన దళం రైజింగ్ డే సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సంక్షోభ సమయాల్లో అపూర్వమైన ధైర్యం, వృత్తిపరమైన నైపుణ్యంతో ముందుండి పనిచేస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలు దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. విపత్తులు సంభవించిన ప్రతిసారి ప్రాణాపాయాన్ని లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం రంగంలోకి దిగే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అలసట లేకుండా సేవలందిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రాణాలను కాపాడటం, బాధితులకు సహాయం అందించడం, విపత్తుల అనంతరం ప్రజల్లో ఆశను నింపడం వంటి బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. శిక్షణ, క్రమశిక్షణ, సేవా ప్రమాణాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ అత్యున్నత స్థాయిని సాధించిందని ప్రధాని అన్నారు. విపత్తు నిర్వహణ, స్పందనలో ఈ దళం ఒక ప్రమాణంగా నిలిచిందని, అంతర్జాతీయ స్థాయిలో కూడా విశేష గౌరవాన్ని సంపాదించుకుందని తెలిపారు. దేశ ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేస్తున్న జాతీయ విపత్తు స్పందన దళం సిబ్బంది అంకితభావం, త్యాగస్ఫూర్తికి ఈ రైజింగ్ డే సందర్భంగా మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.

## గవర్నర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి



**సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లాలో చేపట్టనున్న పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ముగ్దం నగర్‌లో 126 కోట్ల రూపాయల వ్యయంతో 100 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు, అలాగే కోదాడలో నవోదయ పాఠశాలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే గవర్నర్ మట్టపల్లి దేవాలయాన్ని సందర్శించనున్న సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, రవాణా, పారిశుధ్యం, తాగునీరు వంటి అంశాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గవర్నర్ పర్యటన జిల్లా ప్రతిష్ఠను పెంచేదిగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ సీసీ హాల్‌లో జిల్లా ఎస్పీ కె. నర్సింహతో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని, ఎక్కడా లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని, కార్యక్రమాలు సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని తమ తమ విభాగాలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు అందించారు.

## గ్రామపాలనలో సర్పంచుల పాత్ర కీలకం: ఖమ్మంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**– గ్రామస్థాయిలో నమ్మకమే పాలనకు పునాది....**

**ఖమ్మం:** ఖమ్మంనగరంలోని టిటిడిసీ సమావేశ మందిరంలో జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి సర్పంచులకు గ్రామపాలనపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామపాలనలో సర్పంచుల పాత్ర, బాధ్యతలు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు అందించవలసిన సేవలు, ప్రభుత్వ పథకాల అమలు, పారదర్శకత, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచులు ముందుండాలని సూచించారు. గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని, అధికార యంత్రాంగంతో సమన్వయం పెంచుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల నమ్మకాన్ని పొంది ఎన్నిక కావడం గొప్ప బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగించాలని, ప్రతి నిర్ణయంలో ప్రజల హితాన్ని ముందుంచాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపడుతూ సామాజిక న్యాయం, సమానత్వం పాటించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణ తరగతుల ద్వారా సర్పంచులు తమ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వర్తించేందుకు అవసరమైన దిశానిర్దేశం అందుతుందని అధికారులు తెలిపారు.

# చేతిపంపు పునరుద్ధరించాలని ప్రజావాణి లోఫిర్యాదు



**కొడిమ్యాల:జనవరి 19 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలో 9వ వార్డులో త్రాగునీటి చేతిపంపును తొలగించి , చేతిపంపు ఉన్న స్థలంలో మట్టితో కప్పేసి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం లేకుండా చేసినారు. " ముఖ్యంగా ఈ చేతిపంపు ఎనిమిది వందల మంది ప్రజల దాహార్తి తీరుస్తూ ఉండేది ." ఈ విషయం పై కోడిమ్యాల మండల అధికారి MPDO, కోడిమ్యాల గ్రామ పంచాయితి సెక్రటరీ కి ఫోన్ ద్వారా ఎన్ని సార్లు తెలిపిన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు . ఇప్పుడు వస్తున్నది వేసవికాలం కాబట్టి చేతి పంపు తీసివేసిన వారిపై తగు చర్యలు తీసుకొని – తిరిగి చేతిపంపు ఉన్న స్థానంలో ఏదో విధంగా మార్చగలరని వినతిపత్రం లో కోరారు

# ఘనంగా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం వేడుకలు...



**చేగుంట జనవరి 19 (మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం కర్ణాల్ పల్లి గ్రామంలోని శ్రీ రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయ 26వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాలకు నేడు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు లో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు ఉత్సవాలకు హాజరైన అధితులకు ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో ఘనస్వాగతం పలికారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ దుర్గా రాములు గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ వైస్ చైర్మన్ ప్రవీణ్ గౌడ్లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 26 సంవత్సరాల నుండి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై చూపిస్తూ ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, వడ్ల నవీన్ కుమార్, రణం శ్రీనివాస్ గౌడ్, ఆయిత పరంజ్యోతి, వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తోపాటు వివిధ గ్రామాల సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# రాబందులను దరిదాపుల్లోకి రానివ్వం

**మధిర జనవరి19( మన వార్త ):**మధిర నియోజకవర్గం చింతకాని మండలంలొ నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలో సంపదను పెంచుతాం, పంచుతాం.. గద్దలు,డేగలు రాబందులను దరిదాపుల్లోకి రానివ్వమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దేందుకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలోని మహిళా సంఘాల సభ్యులకు 5,000 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్టు తెలిపారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మొదటి సంవత్సరం 20,000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తాం అంటే ఆనాడు హేళన చేశారు, కానీ మేం లక్ష్యాన్ని మించి 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లులు త్వరగా పూర్తి చేసుకోండి ప్రతి వారం బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్నికల ముందు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు యాత్ర చేపట్టగా ప్రతి చోట మాకు ఇల్లు ఇప్పించండి ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలించిన వారు ఇల్లు ఇవ్వలేదు మేం అధికారంలోకి రాగానే ఒక్కొక్కరికి ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పాము చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇల్లు 22,500 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు. రైతులు, పేదల సంక్షేమం కోసం మూడు లక్షల కోట్ల బడ్జెట్లో 1,21, 874 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం మనది ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల కోసం 74,163 కోట్లు నేరుగా రైతులకు పంపిణీ చేస్తున్నాం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేద వర్గాల సంక్షేమం కోసం చేపట్టి 47,710 కోట్లు నేరుగా రైతులు, పేదల చేతికి ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాం ఇ 0దుకుగాను ప్రభుత్వం ఇప్పటివరకు మహిళల పక్షాన ఆర్టీసీకి 7,000 కోట్లు చెల్లించిందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన చీరలు పొలాల్లో దిష్టిబొమ్మలకు కట్టేందుకు కూడా పనికిరావు కానీ ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఆడబిడ్డ ఇంటికి నాణ్యమైన చీరను బొట్టు పెట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం కిలో ధర 55 రూపాయలు పలుకుతుండగా ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఖమ్మం జిల్లాలో అదనంగా 1.98 లక్షల ఎకరాలకు సాగునీరు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే ఖమ్మం జిల్లాలో 2.79 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేశాయి అన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఖమ్మం జిల్లాలో 1.98 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇచ్చేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మున్నేరు పాలేరు లింకు ద్వారా 1.38 లక్షల ఎకరాలకు, నెహ్రూ ఎత్తిపోతల పథకం కింద 33,025 ఎకరాలకు, రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2500 ఎకరాలకు, మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందించబోతున్నామని తెలిపారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల మీదుగా పారుతున్న నదులు, ఏరుల నీరు వృధాగా పోకుండా అడ్డుకట్టలు వేసి పొలాలకు నీళ్లు పారిస్తున్నాం అన్నారు. ఎర్రుపాలెం మండలంలో కట్టలేరు, మధిర బోనకల్లు మధ్య వైరా నదిపై, చింతకాని ముదిగొండ మధ్య మున్నేరు నదిపై ఆనకట్టలు నిర్మించామని తెలిపారు. కక్షలు కార్పణ్యాలతో రగిలిపోయి.. ఎండిన బీడు భూములతో కూడిన ఈ ప్రాంతంలో జలసిరులు పారి రైతులు కంకులు ఏరుతుంటే, వడ్లు పండిస్తుంటే చూసి తన గుండె నిండా సంతృప్తి మిగిలిందని తెలిపారు.





# నూతనంగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట జిల్లా, జనవరి 19, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో గల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(ఎన్ ఏ సీ – సెంటర్) లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ అర్జిఎస్ఏ టిజిఐఆర్ డి ఆధ్వర్యం లో నూతనంగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి. ముందుగా జ్యోతి ప్రచోదన చేసి జాతీయ గీతాలాపనతో కార్యక్రమంన్నీ ప్రారంభించారు. ఈ శిక్షణ లో 5 రోజుల పాటు ఆయా మండలాల గ్రామాలకు సెక్షన్ లగా అధికారులచే గ్రామపంచాయతీ పరిపాలన వ్యవస్థ గూర్చి శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డిపిఓ వినోద్ కుమార్, అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి సర్పంచులందరికి దేవుడు ఇచ్చిన ఒక సువర్ణఅవకాశం. ఈ అవకాశాన్ని అతి పవిత్రంగా భావించాలని గ్రామపంచాయతిలో ఏ పని చేసిన నిబద్ధతో చెయ్యాలని తెలిపారు. మీరందరూ రకరకాల కష్టాలు పడి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. మీ గ్రామంలో ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి, ఎలా తీర్చిదిద్దడానికి ఒక ప్రణాళిక ను రూపొందించుకోవడానికి శిక్షణ తోడ్పడుతుంది. గ్రామపంచాయితీలో డ్రింకింగ్ వాటర్, పారిశుద్యం, సీసీ రోడ్లు ఒక మొదటి ప్రాధాన్యత గా భావించాలని గ్రామాల్లో ప్రజలను డ్రై డే జరుగుతుందా అని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. వచ్చే ఆదాయం గ్రామాల్లో పలు పన్నులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల గ్రాంట్ లు అన్ని చూసుకుని ఖర్చు చేసే బాధ్యత మీది. గ్రామాల్లో ఏ పని చేసిన వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పంచాయతీ తీర్మానాల ఆధారంగానే పారదర్శకంగా పనిచేయాలని గ్రామ అభివృద్ధికి ఎల్లపుడు కృషి చెయ్యాలని ఈ అవకాశాన్నై సక్రమంగా,నిర్వహించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఏదైనా తప్పులు చేస్తే ప్రజలు ఎల్లపుడు గమనిస్తూ ఉంటారు. మనకు మనమే న్యాయ నిర్ణేతగా అనుకొని మీరు చేసే కార్యక్రమాలు పది మందికి ఉపయోగపడేలా పది కాలాల పాటు మీరు చేసిన పనులకు గుర్తింపు లభించేలా పని చెయ్యాలని తెలిపారు. మహిళ సర్పంచులకు సూచన పెత్తనం అనేది మీ భర్తల చేతికి అందించకుండా మీరు కూడా ప్రతి చాలా శ్రద్ధగా నేర్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోనే ఉత్తమమైన గ్రామాలుగా ఎంపిక కావడానికి, ప్రభుత్వం అందించే పలు పథకాలను ప్రజలకు అందించడానికి నిరంతరం కృషి చెయ్యాలని గ్రామ అభివృద్ధి తోడ్పడాలని తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించే పలు కార్యక్రమాల తెలియజేసే పలు స్టాల్ లను ప్రారంభించి ప్రతిదీ సర్పంచులకు క్లుప్తంగా అర్థం అయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు.

# భవ్య టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే...




**రామాయంపేట జనవరి 19 ( మన వార్త ప్రతినిధి)** భవ్య టీవీ ఛానల్ దినదిన అభివృద్ధి చెందాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నటువంటి భవ్య టీవీ మరింత ముందంజలో ఉ ఒడాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, రామాయంపేట మండల కేంద్రంలో భవ్య టివి క్యాలెండర్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవ్య టీవీ ఛానల్ మరింత అభివృద్ధి చెందాలని వార్త ప్రసారంలో ముందంజలో ఉండాలని భవ్య టీవీ యాజమాన్యానికి, యాజమాన్యానికి భవ్య టీవీ ప్రతినిధులకు, ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రామకృష్ణయ్య, దంతేపల్లి సర్పంచ్ బాలరాజు, ధర్మారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,కాట్రాల సర్పంచ్, పర్వతాపూర్ సర్పంచ్, జమ్లా తండా సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, శివ ప్రసాద్, సిద్ధిరాంరెడ్డి,మాజీ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,దేమే యాదగిరి, తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు భవ్య టీవీ ఛానల్ దినదిన అభివృద్ధి చెందాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నటువంటి భవ్య టీవీ మరింత ముందంజలో ఉండాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు, రామాయంపేట మండల కేంద్రంలో భవ్య టివి క్యాలెండర్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవ్య టీవీ ఛానల్ మరింత అభివృద్ధి చెందాలని వార్త ప్రసారంలో ముందంజలో ఉండాలని భవ్య టీవీ యాజమాన్యానికి, యాజమాన్యానికి భవ్య టీవీ ప్రతినిధులకు, ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రామకృష్ణయ్య, దంతేపల్లి సర్పంచ్ బాలరాజు, ధర్మారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,కాట్రాల సర్పంచ్, పర్వతాపూర్ సర్పంచ్, జమ్లా తండా సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, శివ ప్రసాద్, సిద్ధిరాంరెడ్డి,మాజీ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,దేమే యాదగిరి, తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# పేదోడి సొంతింటి కలను సాకారం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం



**–ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...**

**బెజ్జంకి,జనవరి 19(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి, చీలాపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళ నూతన గృహప్రవేశంలో మానకొండూర్ శాసన సభ్యులు,టీపీసిసి ఎస్సి సెల్ చైర్ పర్సన్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సత్యనారాయణ హాజరై రిబ్బన్ కట్ చెసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బెజ్జంకి మండలంలోని చిలపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గృహప్రవేశంలో పాల్గొన్నా అనంతరం గ్రామంలోని సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. బెజ్జంకి మండల కేంద్రంలోనీ ఎంపిడివో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు41 మందికి 10 లక్షల 49 వేల రూపాయలు,29 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒక్కరికి ఒక లక్ష 116 రూపాయలు గల 29,03,364 చెక్కును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణి చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు ఒకరికి ఒకరు పరిచయం చేసుకోన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన బెజ్జంకి మండంలోని వివిధ గ్రామాల సర్పంచ్లకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి, గ్రామంలోని ప్రతి సమస్యలను పారిశుధ్యం,పిచ్చి మొక్కలు,విధిలైట్లు, డ్రైనేజి,రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలకు సేవా చేసెందుకు మిమ్మల్ని సర్పంచ్ లుగా ఎన్నుకొన్నారు,కాబట్టి గ్రామ అభివృద్ధికీ ప్రతిఒక్కరూ కృషి చేయాలనీ,ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్,పంచాయితీ రాజ్ ఏ ఈ తిరుపతి రెడ్డి,మండల పంచాయితీ అధికారి మంజుల,ఎంపిడివో ప్రవీణ్, బెజ్జంకి ఎస్సై సౌజన్య,మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి క్రిష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నూతన సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# చరిత్ర లేని వారు దేశభక్తులా..!




**ఖమ్మం,జనవరి 19(మన వార్త):**చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్, గిరిశర్మ, అనిరాజా, ప్రకాష్ బాబు, సందోష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం, రామకృష్ణ పాండా, కె. రామకృష్ణ, కుల్దీప్, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు,ఈటి నర్సింహ,సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్ కె సాబీర్ పాషా, వనజా, నాగేశ్వరరావు,సత్యనారాయణ, ఎంఎల్సి ఎన్. సత్యం, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి కృష్ణ జన్మదిన వేడుకలు





**బెజ్జంకి, జనవరి 19(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ జన్మదిన వేడుకలను సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మినరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బైర సంతోష్, కుమార్, పులి సంతోష్ పులి క్రిష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కారుకు హెల్మెట్ చలాన్.! ఖమ్మం తల్లాడలో వింత ఘటన

**-హెల్మెట్ లేకపోతే కారుకూ చలాన్నేనా..! ఖమ్మంలో వెలుగులోకి వింత...**
**-పోలీస్ పొరపాటు, ప్రజల ఇబ్బంది- సిస్టమ్లోని లోపాలకు ప్రజలే బాధ్యులా..?**
**-అయోమయంలో వాహనదారులు...**



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల. జనవరి 19. (మన వార్త ప్రతినిధి ).**సర్కారు డిజిటల్ ఇండియా, ఈ-గవర్నెన్స్ గురించి మాట్లాడుతుండగా, పోలీస్ విభాగంలోని చిన్న చిన్న పొరపాట్లు మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజలను స్టేషన్ నుండి స్టేషన్కు తిరగిస్తున్నాయి. ఇటీవలే చర్ల మండలం నివాసి ఒకరి అనుభవం ఈ వాస్తవాన్ని బహిర్గతం చేసింది.తప్పుగా నమోదైన ట్రాఫిక్ చెలాన్ను సరిచేయాలని కోరుతూ ఆ వ్యక్తి తల్లాడ పోలీస్ స్టేషన్ మరియు ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ల మధ్య తిరిగారు. రెండు స్టేషన్ల అధికారులు పొరపాటును ఒప్పుకున్నప్పటికీ, దానిని సరిచేయడానికి బదులుగా "మేము ఏమీ చేయలేము", "మరో స్టేషన్కు వెళ్లండి" అనేదే వారి సమాధానం. ఇది అధికారుల మధ్య సమన్వయం మరియు జవాబుదారీతనం లేమిని స్పష్టంగా చాటుతుంది.పోలీస్ అధికారి ఒక అంకె తప్పుగా నమోదు చేసినప్పుడు, ఆ పొరపాటు సవరించడం ఎవరి బాధ్యత? ప్రజలు స్టేషన్ల మధ్య దౌడలేస్తూ ఉండాలా? సిస్టం సామర్థ్యం ఏమిటి?.., స్కూటరీ చెలాన్ను కారుకు జోడించగలిగే సిస్టమ్ ఎంత గందరగోళంగా ఉంటుంది? ఇలాంటి లోపాలను నిరోధించే విధానాలు లేవా?.., ఒక వ్యక్తి సమయం, శ్రమ, డబ్బు నష్టపోయేలా చేసే ఈ 'హాట్ పొటాటో' ఆట ఎంతకాలం కొనసాగాలి?.., డిజిటల్ సిస్టమ్లను ఖచ్చితంగా, జవాబుదారీతనంతో ఉపయోగించే విధంగా అధికారులకు సరైన శిక్షణ ఇవ్వబడుతుందా?., ఈ సంఘటన ఒక్కటి మాత్రమే కాదు. ట్రాఫిక్ ఛార్జీల నమోదు, వాహనాల వివరాలు, చెల్లించే విధానాలలో కొంతమంది పోలీస్ అధికారులు జాగ్రత్త వహించకుండా పనిచేస్తున్నారనే ఆరోపణలు వినపడతాయి. ఈ నిర్లక్ష్యం వలన నిరపరాధులైన ప్రజలు ఆర్థికంగా, మానసికంగా బాధపడుతున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్మార్ట్ & ఫ్రెండ్లీ పోలీసింగ్, ప్రజా సేవల సులభీకరణ గురించి నిరంతరం మాట్లాడుతూ ఉంటారు. అయితే, ఈ లక్ష్యాలు నెరవేరాలంటే, పోలీస్ విభాగం అంతటా ప్రజా సేవా దృక్పథాన్ని, జవాబుదారీతనాన్ని పటిష్టపరచాలి. పొరపాట్లు జరిగితే, వాటిని వెంటనే సవరించే సరళమైన ప్రక్రియ ఉండాలి. అధికారులు ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకుని పనిచేయాలి.పొరపాట్లు మానవ స్వభావంలో భాగమే కావచ్చు, కానీ వాటిని సవరించే సిద్ధాంతం మరియు సిస్టమ్ సరికాదు అని తేలితే, అది ప్రజలకు ఉబ్బంది అవుతుందని సదరు వ్యక్తులు వాపోతున్నారు.




## మారుమూల గిరిజనుల సమస్యలకు సత్వర న్యాయం

**-ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్, ఐ.ఏ.ఎస్...**

**భద్రాచలం, జనవరి 19. ( మన వార్త ప్రతినిధి).**మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను విన్నవించడానికి వచ్చే గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా, అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనునికి అందేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశించారు. సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపిస్తూ, గిరిజన దర్బార్లో పెట్టుకున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వాటి నివేదికలను గ్రామాల వారీగా ఐటీడీఏ కార్యాలయానికి అందజేయాలని యూనిట్ అధికారులకు సూచించారు..గిరిజనులు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత యూనిట్ అధికారులు గ్రామాల వారీగా ఆన్లైన్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనునికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సమగ్ర చర్యలు తీసుకోవాలని బి. రాహుల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడీఎంహెచ్వో సైదులు, ఏపీఓ పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, డీటీఆర్ఓ (ఎఫ్ఆర్) లక్ష్మీనారాయణ, డీఎం జిసిసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ లింగ నాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూర్య, ఎల్టీఆర్డీటీ నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్తో పాటు గొంది వెంకటేశ్వర్లు, జయరాజ్, మోహన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 08 మందికి 80,500/- రూపాయల జరిమానా



**సిద్దిపేట జిల్లా,జనవరి 19, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ₹80,500/- రూపాయల జరిమాన విధించారు.డ్రైవింగ్ లైసెన్లేని 04 గురికి 20,వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం,జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు.

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు



**సిద్దిపేట జిల్లా, జనవరి 19, మన వార్త ప్రతినిధి** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు. వాళ్లతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం అర్జిలు మొత్తం 142 వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ గనతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జిల్లా అధికారులతో ప్రాథమికంగా సమీక్షించి గనతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు శాఖల వాళ్లుగా కేటాయించిన శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలనీ, పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలునిర్వహించాలని, కార్యక్రమానికి వచ్చే వాళ్లకీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలనీ సూచించారు.

## వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే....



**రామయంపేట జనవరి 19( మన వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రామయంపేట మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు కేంద్రంలో కోటి 9 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలను లబ్ధిదారులకు అందజేశారు వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన 16 మంది లబ్ధిదారులకు సుమారు 7 లక్షల రూపాయల చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ చేతుల మీదుగా అందజేశారు, ఇందిరా శక్తి సంబరంలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రెండు సంవత్సరాల్లో చేసి చూపించడం జరిగిందని సుమారు 20 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు నిధులతో రామాయంపేట మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించుకోవడం తో పాటు రామాయంపేట మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతోని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు, అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున మున్సిపల్ చైర్మన్ కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి గెలిస్తే మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు, పేదవారి సైతం సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు సన్నబియ్యం అందించడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పేదరిక నిర్మూల సంస్థ పిడి హనుమంత రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రామకృష్ణయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శివప్రసాద్,పుట్టి అక్షయ్, చింతల స్వామి, అనిల్, చింతల యాదగిరి, రాజేందర్ గుప్తా, నాగులు, ఆర్ పి లు మర్కు లావణ్య, కన్నాపురం శ్రీలత, రొయ్యల స్రవంతి, చిలుక కవిత, తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం 68 వేలు



**-జాతర విజయవంతం: అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరేశం....**

**శంకరపట్నం:జనవరి19(మనవార్త ప్రతినిధి)**కోరిన కోరికలు తీర్చి భక్తుల ఇళ్లలో కొంగు బంగారం వెలిసే శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి 2026 బ్రహ్మోత్సవాలకు భక్తుల నుండి 68 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పుల్లూరి వీరేశం తెలిపారు.ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరేశం,ఆలయ ప్రధాన అర్చకులు గోల్యాల గంగాధర్ స్వామి మాట్లాడారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గల కాకతీయ నైజాం కాలం నాటి శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతిఏటా అంగరంగ వైభవంగా ఆశేష భక్తజనం నడుమ నిర్వహించడం జరుగుతుందని,2026 బ్రహ్మోత్సవాలు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోత్సవాల నడుమ పక్షం రోజులు నిర్వహించిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు,కళ్యాణం,ప్రత్యేక పూజలకు హాజరైన భక్తుల నుండి దేవాలయానికి 68 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పుల్లూరి వీరేశం తెలిపారు.బ్రహ్మోత్సవాలు విజయవంతానికి కృషిచేసిన ప్రజా ప్రతినిధులకు మాజీ ప్రజాప్రతినిధులకు గ్రామస్తులకు భక్తులకు,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరేశం,ప్రధాన అర్చకులు గంగాధర స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ "అరైవ్ అలైవ్"



**సిద్దిపేట జిల్లా, జనవరి 19, మన వార్త ప్రతినిధి** కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ "అరైవ్ అలైవ్'ప్రోగ్రాంలో బాగా సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట వన్ టౌన్ సిఐ వాసు దేవరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, సిబ్బంది కలిసి సిద్దిపేట పట్టణంలోని ప్రధాన కూడలి అయిన ముస్తాబాద్ చౌరస్తా ఎక్కువగా యాక్సిడెంట్ ప్రమాదాలు జరుగుతున్న సిద్దిపేట టూ టౌన్ పరిధిలోని కుంకుమ్ మిల్లు చౌరస్తా ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలుగా గుర్తించి అక్కడ ఎలా ప్రమాదం జరిగే అవకాశం ఉంది అవునా వాహనదారులు ఆ యొక్క చౌరస్తానందు,ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కచ్చితంగా వాహనం నడపడానికి లైసెన్స్ కలిగి ఉండాలి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, అలాగే కార్లు హెవీ వెహికల్స్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపకూడదు వీలైనంతవరకు రాత్రి ప్రయాణాలు తగ్గించుకోవాలి లోబీం హై బీమ్ లైట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోబడుతుందో తెలిపి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వాళ్ల కి చెప్పారు ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతంలో ఇదివరకు యాక్సిడెంట్ గురై వాళ్ల సొంత వారిని కోల్పోయిన కుటుంబ సభ్యుల్ని పోలీసు వాళ్లు తీసుకొచ్చి వాహనదారులకి యాక్సిడెంట్ జరగడం ఎలా జరిగింది యాక్సిడెంట్ జరిగిన తర్వాత వాళ్ల కుటుంబ పరిస్థితి ఎలా ఉంది అని చెప్పించడం జరిగింది.కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించండి క్షేమంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాలని తెలియజేశారు గా (ఆర్ టీ ఏ) మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ వాహనదారులు అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది వాహనదారులు ప్రజలు ట్రాఫిక్,వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలి....




**ప్రిన్సిపల్ నరేందర్ గౌడ్....**

**నార్సింగి జనవరి 19 ( మన వార్త ప్రతినిధి )** నార్సింగి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా నిర్వహించే ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని నార్సింగి లోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 21 న మొదటి సంవత్సర ఇంటర్ విద్యార్థులకు, 22 న ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, 24 న మొదటి సంవత్సర ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష ఉంటుందని, ఈ పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కాకుండా వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినా "మార్క్స్ మెమో" లో "ఫెయిల్" అని వస్తుందన్న విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని, పరీక్షలకు తప్పకుండా హాజరు అయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం నిర్వహించనున్న ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరయి, మంచి మార్కులు సాధించాలని కలశాల ప్రధాన ఉపాధ్యాయుడు అన్నారు.

# సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం

**ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి....**
**రాష్ట్రంలో 81 గ్రామాల్లో 1,380 కోట్లు వెచ్చించి ప్రజలకు ఉచితంగా సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు....**
**ప్రతి ఇంటికి సంవత్సరానికి 14వేలు ఆదాయం....**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క....**

**మధిర, జనవరి19( మన వార్త):**మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రతి ఇల్లు,వ్యవసాయ



పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకొని మిగిలినది రాష్ట్ర విద్యుత్ శాఖకు అమ్ముకునేలా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరిస్తూ ఏర్పాటుచేసిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం ఓ ప్రత్యేకమైనదని డిప్యూటీ సీఎం తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని కొడంగల్, బోనకల్ మండలాల్లో పూర్తిగా రాష్ట్రంలో మిగిలిన కొన్ని గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు. ఇళ్లపై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపుసెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో 1,380 కోట్లు ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. బోనకల్లు మండలంలో 22 గ్రామాలకు గాను 306 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో 24 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రైతులు వరి పంట కోత అయ్యాక మిగిలిన వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు ఇది ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని ఈ తరహా చర్యలు రైతులు చేపట్టవద్దని డిప్యూటీ సీఎం కోరారు. బహిరంగ సభకు ముందు రావినూతల గ్రామంలో ఓ ఇంట్లో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్తు ప్లాంటు పనితీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ,రెడ్కో అధికారులతో కలిసి పరిశీలించారు.కార్యక్రమంలో ఎన్ పీటీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, రెడ్కో ఎండి అనీల, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తగట్టు ఉపసర్పంచ్



**శంకరపట్నం:జనవరి19(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ ఉపసర్పంచ్ వంగళ వీరేందర్ రెడ్డి మరియు మాజీ వార్డ్ మెంబర్ ఉప్పుగల్ల జైపాల్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్,మాజీ దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,సీనియర్ నాయకులు ఎడ్ల కొండాల్ మరియు తదితరులు ఉన్నారు.

# వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




**శేరిలింగంపల్లి జనవరి 19 (వన వార్త ప్రతినిధి)**శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్, గంగారం బస్ స్టాప్ సమీపంలోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ తెలంగాణ మెడికల్ డైరెక్టర్ రతన కుమార్, జీఎమ్. నవీన్, ఆపరేషన్ మేనేజర్స్ అభిలాష్, సందీప్ ల ఆధ్వర్యంలో కంటి చూపు ఎంత విలువైనదో తెలియపరుస్తూ, కంటి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం వారు మాట్లాడుతూ, సర్వేంద్రియానాం నయనం ప్రదానం కావున ఫిబ్రవరి 18వ తారీకు వరకు నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్, వోల్వో డ్రైవర్స్, ఓలా, ఉబర్ ఆటో డ్రైవర్స్ కు, సమాజ సేవలో భాగంగా సమాచార వారధులుగా సేవలందిస్తున్న పత్రికా ప్రతినిధులకు ఉచిత కంటి పరీక్షలను నిర్వహిస్తున్నామని, ఈ సదుపాయాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, వోల్వో డ్రైవర్లు, ఓలా, ఉబర్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19 (మనవార్త ప్రతినిధి )** కొత్తగూడెం క్లబ్‌లో అట్టహాసంగా



రుణాల పంపిణీ కార్యక్రమం రూ. 2.88 కోట్ల మెగా చెక్కును అందించిన ఎమ్మెల్యే కూనంనేని 60 డివిజన్ల పరిధిలోని 864 గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందజేత మహిళలు ఆర్థికంగా స్వయంసవృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నివిధాలా [illegible] అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆయన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ. 2,88,35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ..మహిళలు పొదుపుతో పాటు చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, ఇంటి అవసరాలకు, సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించొద్దని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణి చేసి మహిళలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో డి మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిఎమ్ఎస్ రాజేష్, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్ వి సత్యనారాయణ, టిఎల్ఎఫ్ బాధ్యులు ఎంఏ సబీరాబేగం, భారతి, ప్రవల్లిక, స్వరూప, మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, నాయకులు వాసిరెడ్డి మురళి, కొమరి హన్మంతరావు, జక్కుల రాములు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల రమేష్, గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో.ప్రతిష్టాత్మకంగానిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పాంటీలలో బాగంగా క్లస్టర్ స్థాయి క్రీడాపోటిలు ఈ నెల 20 నుంచి 23 వరకు వివిధ వేదికలలో జరగనున్నాయి. చుంచుపల్లి మండలమును 3 క్లస్టర్లుగా విభజించి కబడ్డీ వాలీబాల్, ఖో. ఖో క్రీడాంశమలతోపోటీలు నిర్వహించనున్నా మని మండల విద్యాశాఖాధికారి బాలాజీ ,ఎంపీడీఓ సుభాషిణి, ఎమ్మార్వో కృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. చూంచుపల్లి క్లస్పర్, ప్రశాంతినగర్ క్లస్టర్ స్థాయి పాటాలు 20, 21 తేదిలలో సెయింట్ జేవియర్, భారత్ పబ్లిక్ స్కూల్ నందు రుద్రంపూర్ క్లిప్పర్ స్థాయి పోటీలు ఈ నెల 22, 23 న రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరగనున్నట్లు తెలిపారు. గతంలో సీఎం కప్ ఫోర్సల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ఆసక్తి గల క్రీడాకారులు బాలబాలికలు ఈ పొటిలలొ పాల్గొనవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, కలిసికట్టుగా ముందుకు సాగుతాము...



**–సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా ....**

**చేగుంట జనవరి 19,( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం, చందాయిపేట గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో మొట్టమొదటి గ్రామసభ నిర్వహించారు,. గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొని గ్రామ ప్రజల నుండి వచ్చిన సమస్యలపై స్పష్టంగా చర్చించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా,ప్రజల సమస్యలే ప్రాధాన్యంగా కలిసికట్టుగా ముందుకు సాగుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, సి హెచ్ ఓ షేక్ అన్నీసోద్దీన్, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్, సిఏ లు, ఆశ వర్కర్లు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**–పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం....**
**–గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19( మనవార్త ప్రతినిధి )** కొత్తగూడెం గ్రామాల సమగ్ర అభివృద్ధిలో.గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి



గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 19 జనవరి 2026 నుండి 23జనవరి 2026 వరకు,03 ఫిబ్రవరి 2026 నుండి 07 ఫిబ్రవరి 2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు.శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు.సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు.గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బస్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు


# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



**–హుజురాబాద్ ఏసీపీ: మాధవి...**

**శంకరపట్నం:జనవరి19(మనవార్త ప్రతినిధి)** ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని హుజురాబాద్ ఏసీపీ మాధవి అన్నారు.శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం సీఐ పులి వెంకట్,ఎస్సై శేఖర్ రెడ్డి లతో కలిసి ఏసీపీ మాధవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ,, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎటువంటి నేరాలు,దొంగతనాలు జరగకుండా ఏదైనా నేరం జరిగితే దోషులను,నిందితులను గుర్తించేందుకు వీలుంటుందన్నారు.నేర పరిశోధనలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో దుకాణాల్లో కాలనీల్లో ఇండ్ల వద్ద ప్రతి ఒక్కరు సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.హుజురాబాద్ సబ్ డివిజన్ లో ఏ గ్రామంలో అయినా సీసీ కెమెరా ఏర్పాటు చేస్తే తమ వంతు రూ.వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రాజు,ఉప సర్పంచ్ దండు రాజేష్,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చార్మినార్ జోన్‌లో కలపాలని వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు యువకులు...



**చిన్న శంకరంపేట జనవరి 19 (మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ మాలతి కి ఉద్యోగులు యువకులు వినతిపత్రం అందజేశారు, సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన ఉద్యోగులు నిరుద్యోగులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జోన్తో నూతన ఉద్యోగ అవకాశాలను కోల్పోవడం జరుగుతుందని, అదేవిధంగా ఉద్యోగులు పదోన్నతులను కూడా పొందడం కష్టంగా మారిందన్నారు. దీంతో నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని వెంటనే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపి ఉద్యోగులకు నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు రాజు వినయ్ తదితరులు.

## నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ భరోసా




**కల్వకుర్తి జనవరి 19 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లిమండలకేంద్రంలోనిగ్రామపంచాయతీకి చెందిన జూలపల్లి జంగమ్మ వైఫ్ ఆఫ్ యాదయ్యఆర్థిక సాయం రాష్ట్రనాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి స్లాబ్ కొరకు సిమెంట్ శీకులు ఇవ్వడంజరిగింది. ఈరోజునిరుపేదకుటుంబాలకుఇంటి నిర్మాణం కోసం మిషను భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా శీకులు స్సిమెంట్, ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబసభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్. ముదిరాజ్ వార్డ్ మెంబర్ తుమ్మనరసింహ. ఆంజనేయులు. రవి. విఠల్. తదితరులు పాల్గొన్నారు

## డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహబూబ్ అలీ..



**హైదరాబాద్,జనవరి 18(మనవార్త)**డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆసిఫాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు మహబూబ్ అలీని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ కోసం అహర్నిశలు పాటుపడిన మెహబూబ్ అ అలీ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షులు మానసానికి కృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ అలాగే రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తంగళ్ళపల్లి అరుణ్ కుమార్ నిర్ణయం మేరకు ప్రకటించడం జరిగింది ఇది ఈరోజు నుండే అమల్లోకి వస్తుంది ఆయన అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ నా నియమకానికి కృషిచేసిన వారందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. జర్నలిస్టుల సంక్షేమానికి విజయ పక్షాన అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## శ్రీరంగాపురం ఎస్ఐ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**శ్రీరంగాపురం జనవరి 19 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధిలోని కంబాళాపురం గ్రామంలో మండల ఎస్సై హిమబిందు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని,అదేవిధంగా మద్యం సేవించి ఎలాంటి వాహనాలను నడపరాదని,ముఖ్యంగా యువత వేగంగా ప్రయాణం చేసి ఎదుటివారికి ఎలాంటి అపాయాలను కలిగించవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వాహనదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ప్రజాప్రతినిధులకు మున్నూరు కాపు సంఘం ఘన సన్మానం...




**ఇల్లంతకుంట,జనవరి 19 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు యువజన నాయకులు బొల్లం శ్రీకాంత్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్,ఉప సర్పంచ్ కదం జయంత్‌లతో పాటు ఇద్దరు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ యువత తమపై చూపిన అభిమానం,గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సంఘ అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ యువ నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నర్సరీ కోసం భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ జోగురమణమ్మ-సత్యనారాయణ



**కల్వకుర్తి జనవరి 19 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని తోటపల్లి గ్రామంలో సర్పంచ్ జోగు రమణమ్మ వైఫ్ ఆఫ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజు నర్సరీ కోసం భూమి పూజ టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తోటపల్లి సర్పంచ్ జోగు రమణమ్మ వైఫ్ ఆఫ్ సత్యనారాయణ మాట్లాడుతూ తోటపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అందులో భాగంగానే ఈరోజు తోటపల్లి గ్రామంలో నర్సరీ కోసం కేటాయించిన భూమి కి టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లింగమయ్య. ఫీల్డ్ అసిస్టెంట్ జయమ్మ వైఫ్ ఆఫ్ పరశురాములు. వార్డ్ సభ్యులు వెంకటయ్య. అర్జునయ్య. భాస్కరాచారి. బాల చెన్నయ్య. తోటపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు ప్రథమ చికిత్స మందుల కిట్టు అందజేత..



**ఇల్లంతకుంట,జనవరి 19 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో కింగ్స్ లేవన్ పిఎల్పి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా క్రీడాకారులకు సోమవారం ప్రథమ చికిత్స కోసం అవసరమే మందులు అందజేసిన దుద్దెధ రాజు (దేవి దుర్గా మెడికల్ ).. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసాన్ని ఇస్తాయని చెడు వ్యసనాలకు దురంగా ఉండాలి,క్రమశిక్షణగా ప్రవర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు ఆటలతో ఆరోగ్యం స్నేహాభావం క్రమశిక్షణకి దోహదపడ్డాయని క్రీడాకారులకు సూచించారు,క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు క్రీడాకారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు మెడికల్ కిట్ అందజేసినందుకు దుద్దెడ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రెడ్డి,అనిల్ కుమార్,సాయి,వేణు,రజినీకాంత్ మరియు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో నూతన సర్పంచ్‌కు ముస్లిం సోదరుల సన్మానం..



**ఇల్లంతకుంట,జనవరి 19 (మన వార్తా ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,రెండవ వార్డ్ సభ్యుడు అక్కేం ఉపేందర్‌లను గ్రామ ముస్లిం సోదరులు శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అన్ని వర్గాలను సమానంగా భాగస్వాములను చేస్తామని తెలిపారు. ముస్లిం సోదరులు,మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని,ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ఐక్యత,సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామరస్యానికి నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సోదరీమణులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష

**-ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క..**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు...**



**సిద్దిపేట జిల్లా, జనవరి 19, మన వార్త ప్రతినిధి** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపట్టామని, ఇప్పటికే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, చేతుల మీదుగా హుస్నాబాద్ పట్టణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ చేయడం జరిగిందని రేపు గజ్వేల్, చేర్యాల, దుబ్బాక పట్టణాలలో పంపిణీ చేస్తామని అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సుధీర్ , మెప్మా పిడి హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు సోఫీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మైనారిటీనాయకులు



**కల్వకుర్తి. జనవరి 19 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డు కు చెందిన బి. ఆర్. ఎస్. పార్టీ కి చెందిన 30 మంది మైనారిటీ నాయకులు ఈ రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ముహమ్మద్ సోఫి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఏజాస్, సతీష్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు జమ్ముల శ్రీకాంత్, నిజాం, పార్టీ లో చేరిన వారు అబ్దుల్ అలీం, సయ్యద్ తాయూబ్, అబ్దుల్ ఖయ్యూమ్, మాసుమ్,ఖాజా పాషా, సిరాజ్,గేసు,ఇనాయత్, అబేద్, శ్రీనివాస్, నసీర్,అలీమ్,రషీద్, రుక్కుద్దీన్,అన్వార్,జుబేర్, చౌష్ ,శన్న,ఇర్ఫాన్, తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్ ..



**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు. కాంగ్రెసు పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ వైద్యులు డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోనగంటి మల్లయ్య,దేశిని కోటి పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యం..




**-కమిషనర్ మహమ్మద్ అయాజ్....**

**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలన్నదే లక్ష్యంగా పనిచేస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 387 సంఘాలకు ఒక కోటి 48లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ మహమ్మద్ అయాజ్, డీఎంసీ శ్రీవాణిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలన్నీ సభ్యులందరూ సమిష్టిగా ఉండి క్రమం తప్పకుండా సమావేశాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మన పట్టణంలో జరుగుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జమ్మికుంట పట్టణంలో ప్రత్యేకంగా జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ సిటీ, ప్లాస్టిక్ నిషేధం, హరితహారం అనేక కార్యక్రమాల్లో మహిళ యొక్క పాత్ర చాలా కీలకమైందన్నారు. మహిళలు అందరూ కేవలం బ్యాంక్ రుణాలు, ప్రభుత్వం అందించే ఇతర కార్యక్రమాలలో, జమ్మికుంట పట్టణం యొక్క అభివృద్ధిలో భాగస్వాసామ్యం కావాలన్నారు. మీ సహకారం లేనిది ఏ కార్యక్రమం సక్సెస్ కాదని, మనకు ఉన్న 691 సంఘాలకు సుమారుగా 7287 మంది సంఘ సభ్యులు ఉన్నారంటే పట్టణంలో ఉన్న గృహాల సంఖ్యలో దాదాపు 80% సభ్యులు మన మున్సిపాలిటీలో యొక్క సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు మనం చాలా మున్సిపాలిటిలలో రాష్ట్రస్థాయిలో గాని జాతీయస్థాయిలో గాని అవార్డులు వచ్చాయంటే కేవలం మహిళా సంఘాల సభ్యుల సహకారం వల్లనే వచ్చాయని నేను గర్వంగా చెపుతున్నానని అన్నారు. జమ్మికుంట పట్టణం రాష్ట్ర స్థాయిలో, జాతీయ సేవా ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దాలంటే అది కేవలం మెప్మాలోని మహిళ సంఘాల సభ్యులతోనే సాధ్యమన్నారు. మన పట్టణం మనం ఎక్కడకి వెళ్లిన జమ్మికుంట అంటే గర్వంగా చెప్పుకునే పరిస్థితి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి. స్వర్ణరేఖ, లావణ్య, సి. ఎల్. అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు అర్పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆడ్తి దారుల సంక్షేమ సంఘం ఎన్నిక..

**అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు**

**జమ్మికుంట,జనవరి 19( మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని ఆడ్తి దారుల భవనంలో నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా నాల్గోవసారి రాజేశ్వరరావు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ,ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఆడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని. అదేవిధంగా ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ వారి యొక్క క్షేమాలు చూసుకుంటానని అన్నారు. తనపై నమ్మకంతో నాలుగవసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్దన్ రెడ్డి, రాకం రమేష్, కడారి రవి, ఎగితా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు..

**-అందజేసిన ప్రణవ్...**

**జమ్మికుంట/ హుజూరాబాద్,జనవరి19( మన వార్త ప్రతినిధి):**మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని వారు ఆర్థికంగా పరిపుష్ఠితి చెందుతేనే కుటుంబం తద్వారా రాష్ట్రం బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823 రూపాయల చెక్కులు 553 మహిళా సంఘాల బీపీఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని,ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డులు అందజేశామని,ప్రతి పేదవాడికి కడుపునిండా సన్న బియ్యం అందజేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తామని,త్వరలోనే హుజురాబాద్ లో డబుల్ బెడ్ రూంలను పంచుతామని, పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కమిషనర్ సమ్మయ్య,మున్సిపల్ అధికారులు,మెప్మా అధికారులు, హుజురాబాద్ పట్టణ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి,మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# జమ్మికుంట పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ బరిలో ముక్క వెంకన్న

- **గతంలో వార్డును అభివృద్ధి చేసిన అనుభవం...**
- **స్థానిక ప్రజల అభిప్రాయం మేరకే నా ముందడుగు...**
- **ప్రజలకు సేవ చేసేందుకే మరోసారి కౌన్సిలర్ బరిలో పోటీ...**



**జమ్మికుంట, జనవరి 19(మనవార్త)** జమ్మికుంట 23వ వార్డుకు చెందిన ముక్క వెంకన్న రానున్న మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. అదేవిధంగా వీరికి ప్రజలకు అంకితభావంతో సేవ చేసిన అనుభవం మరియు ప్రజలలో కలిసిపోయి పేదలకు అండగా నిలిచే గుణం వీరి ఉన్న గొప్ప బలం. గతంలో ఈ వార్డు నుంచి పోటీ చేసి మంచి మెజార్టీతో గెలిచి అభివృద్ధిలో తనదంటూ ముద్ర వేసుకున్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట 23వ వార్డు నుంచి పోటీ చేస్తారని తెలిపారు. 23వ వార్డు ప్రజలు తనకు మరోసారి కౌన్సిలర్ గా అవకాశం ఇచ్చి గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి కుటుంబ సభ్యుడిగా మెదులుతూ వార్డును అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని అన్నారు. స్థానిక ప్రజలు సైతం వీరి నాయకత్వాన్ని కోరుకుంటున్నట్టు వినికిడి.

# ద్విచక్రవాహనం-సైకిల్ ఢీకొని ఇద్దరికి గాయాలు




**శంకరపట్నం:జనవరి19(మనవార్త ప్రతినిధి)** ద్విచక్ర వాహనం సైకిల్ ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే శంకరపట్నం మండలం తాడికల్ పెద్దమ్మ గుడి ఎదురుగా తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మూల దశరథం(48) మరియు మాదాసు జగన్ తో కలిసి మోటార్ సైకిల్ పై నర్సింగాపూర్ నుండి కేశవపట్నంకు ట్రాక్టర్ పరికరముల కొరకు వెళ్లి తిరిగి వస్తుండగా తాడికల్ పెద్దమ్మ గుడి దగ్గర నాగార్జునసాగర్ అల్వాల్ గ్రామానికి చెందిన రెడ్డిమల్ల సర్వయ్య (39) మరియు అతని అన్న వెంకన్న తో కలిసి రోడ్డు క్రాస్ చేస్తుండగా మోటార్ సైకిల్ వచ్చి ఢీకొనడంతో దశరథంకు మరియు సర్వయ్యకు తలకు బలమైన గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్న వారు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి గూడూరు సతీష్ రెడ్డి మరియు పైలట్ ఖలీల్ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

# బీ ఆర్ ఎస్ లో భారీ చేరికలు..



**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధికి బీ ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం, పట్టణాభివృద్ధికి ఎల్లప్పుడూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో సోమవారం జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు జావిద్, అజయ్ రావు శేఖర్,రమేష్ రవీందర్,అభిలాష్, తో సహా పలువురు నాయకులు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో తక్కల్లపల్లి రాజేశ్వర రావు, పింగళి రమేష్,టంగుటూరి రాజ్ కుమార్, సత్యనారాయణ,రామస్వామి,పలువురు మాజీ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానంతో గొంతు కోసి చంపిన భర్త




**సిద్దిపేట జిల్లా, జనవరి 19, మన వార్తా ప్రతినిధి** సిద్దిపేట మండలం దూల్మిట్ట మండలం బెక్కల్ గ్రామానికి చెందిన శివరాత్రి కనక పోచయ్య కూతురు దున్నపోతుల శ్రీలత భర్త ఎల్లయ్య కు 18 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగినది మరియు వారికి ఒక కూతురు, ఒక కొడుకు. గత సంవత్సరం నుండి వారి అల్లుడు ఎల్లయ్య తన బిడ్డ శ్రీలతపై అనుమానం పెంచుకొని ప్రతిరోజు బిడ్డను మానసికంగా శారీరకంగా వేధింపులు చేయుచున్నాడని , పలుమార్లు మందలించినప్పటికీ మా మనవడు మనవరాలు ఇద్దరు హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. నెలరోజుల క్రితం వాళ్ళు ఇంటికి రాగా నేను మా కుల పెద్ద మనుషుల చేత కూడా మా అల్లుడికి నచ్చా చెప్పించాను, అప్పుడు మా అల్లుడు ఇక మీదట ఎటువంటి అనుమానం పెట్టుకోను మంచిగా చూసుకుంటానని చెప్పి బ్రతకడానికి హైదరాబాద్ పోతామని చెప్పి నా బిడ్డను తీసుకొని హైదరాబాదుకు, తిసుకుపోయినాడు. పది రోజుల క్రితం మళ్లీ సిద్దిపేటకు వచ్చి ఆదర్శ నగర్ లో కిరాయి ఉంటున్నారు . సోమవారం తెల్లవారుజామున నా మనవడు నాకు ఫోన్ చేసి మా అల్లుడు నా బిడ్డ శ్రీలతను గొంతు కోసం చంపినాడని ,మనవరాలు హర్షితను కూడా మెడ కోసి నాడని తర్వాత అల్లుడు కూడా గొంతు కోసుకున్నాడని హాస్పిటల్ తీసుకుపోతున్నాను అని చెప్పగా వెంటనే నేను నా భార్య సిద్దిపేటకు వచ్చి చూడగా నా బిడ్డ శ్రీలత ఇంటి మధ్య గదిలో నేలపై పరుపు మీద రక్తపు మడుగులో చనిపోయి ఉన్నది నా మనవరాలు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది, ఆమెకు సీరియస్ గా ఉండగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు నా బంధువులు తీసుకుపోయి అపోలో హాస్పటల్లో చేర్పించినారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని ఫిర్యాదు .మృతుని తండ్రి కనక పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది. నిందితుడు ఎల్లయ్యను ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ కలహాలు అనుమానమే ఈ దారుణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

# చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి కేసు నమోదు



**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి):**ప్రమాదవశాత్తు వృద్ధురాలు మృతి చెందగా మృతురాలి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన న్యాలకంటి కనకలక్ష్మి(70) ఈనెల 14 వ తేదీన ఉదయం ఇంటిలో పూజ చేస్తుండగా ప్రమాదవశాత్తు దీపం ఒంటి పైన పడి చీరకు మంటలు అంటుకొని కేకలు వేయగా తన రెండవ కుమారుడు రవీందర్ అతని భార్య రేణుక మంటలను ఆర్పివేసి హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. మృతురాలి పెద్ద కుమారుడు శ్రీనివాస్ మంగళవారం ఫిర్యాదు చేయగా పంచనామా చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతురాలికి భర్త ముగ్గురు కుమారులు వున్నారు.

# ఈ ఒక్క పని చేస్తే రూ.50 లక్షల రుణంపై రూ.18 లక్షలు ఆదా..




**హైదరాబాద్** ఇల్లు కొనాలనే కల నెరవేర్చుకోవడానికి చాలా మంది గృహ రుణం తీసుకుంటారు. అయితే దీర్ఘకాలం పాటు ఈఎంఐలు చెల్లించడంతో అసలు మొత్తానికి మించిన వడ్డీ భారం పడుతుంది. ఉదాహరణకు 25 సంవత్సరాలకు 8.5 శాతం వడ్డీతో రూ.50 లక్షల రుణం తీసుకుంటే నెలవారీ ఈఎంఐ సుమారు రూ.40261గా ఉంటుంది. మొత్తం కాలంలో బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం దాదాపు రూ.1.21 కోట్లు అవుతుంది. ఇందులో సుమారు రూ.70.78 లక్షలు వడ్డీగా వెళ్లిపోతాయి. అంటే అసలుకంటే కూడా ఎక్కువ మొత్తం వడ్డీగా చెల్లించాల్సి వస్తుంది. ఈ భారాన్ని తగ్గించడానికి ఒక చిన్న అలవాటు చాలు. రుణం తీసుకున్న రెండో సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఒక అదనపు ఈఎంఐని ముందస్తుగా చెల్లిస్తే భారీగా లాభం ఉంటుంది. ఉదాహరణకు ప్రతి సంవత్సరం అదనంగా రూ.40261 చెల్లిస్తే, 25 సంవత్సరాల బదులు సుమారు 19 సంవత్సరాలు 7 నెలల్లోనే రుణం పూర్తవుతుంది. దీనివల్ల దాదాపు 65 నెలలు ముందుగానే రుణం ముగిసినట్లవుతుంది. ఈ విధానం వల్ల వడ్డీలో సుమారు రూ.18.31 లక్షలు ఆదా అవుతాయి. అంటే బ్యాంకుకు వెళ్లాల్సిన డబ్బు మీ చేతిలోనే మిగులుతుంది. ప్రారంభ సంవత్సరాల్లో ఈఎంఐలో ఎక్కువ భాగం వడ్డీకే వెళ్తుండటంతో, ఆ సమయంలో ముందస్తు చెల్లింపులు చేయడం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది. ఆర్థిక నిపుణుల ప్రకారం బోనస్‌లు, జీతం పెంపు ద్వారా వచ్చే అదనపు ఆదాయం, పన్ను రీఫండ్ వంటి నిధులను ముందస్తు చెల్లింపులకు ఉపయోగిస్తే రుణ భారం గణనీయంగా తగ్గుతుంది. అయితే ఇలా చేయేటప్పుడు అత్యవసర నిధులు, బీమా, అవసరమైన పొదుపులను నిర్లక్ష్యం చేయకుండా సమతుల్యంగా ప్రణాళిక రూపొందించుకోవడం ఎంతో ముఖ్యం.

## క్రికెట్ చరిత్రలో పెను సంచలనం..



శ్రీలంక దేశవాళీ క్రికెట్ దిగ్గజం, ఎడమచేతి స్పిన్ బౌలర్ మలింద పుష్పకుమార క్రికెట్ చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. ప్రథమ శ్రేణి క్రికెట్‌లో 1000 వికెట్లు సాధించిన అరుదైన ఘనతను అందుకొని ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేశాడు. కొలంబోలోని కోల్ట్స్ క్రికెట్ మైదానంలో మూర్ స్పోర్ట్స్ క్లబ్‌తో జరిగిన మ్యాచ్‌లో సోహన్ డి లివేరా, పాసిందు సూర్యబండారలను అవుట్ చేయడంతో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన నాలుగో శ్రీలంక బౌలర్‌గా ఆయన రికార్డు నెలకొల్పాడు. ఇంతకుముందు ముత్తయ్య మురళీధరన్ 1374 వికెట్లు, రంగనా హెరాత్ 1080 వికెట్లు, దినూక హెట్టియారాచ్చి 1001 వికెట్లు సాధించగా ఇప్పుడు మలింద పుష్పకుమార కూడా వారి సరసన నిలిచాడు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ప్రథమ శ్రేణి క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన 218వ ఆటగాడిగా ఆయన నిలిచాడు. పుష్పకుమార ప్రత్యేకత అతని వికెట్లు సాధించే వేగం. సగటున ప్రతి 38.3 బంతులకు ఒక వికెట్ పడగొడుతుండగా అతని బౌలింగ్ సగటు కేవలం 20.06గా ఉంది. తన సుదీర్ఘ కెరీర్‌లో 86 సార్లు ఒకే ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు, 28 సార్లు ఒకే మ్యాచ్‌లో పది వికెట్లు తీసి ప్రత్యర్థులను వణికించాడు. 2019లో జరిగిన ఓ మ్యాచ్‌లో కేవలం 37 పరుగులు ఇచ్చి ఒకే ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు పడగొట్టి అప్పట్లోనే 700 వికెట్ల మార్కును దాటడం మరో సంచలనంగా నిలిచింది. వరుసగా 18.4 ఓవర్లు బౌలింగ్ చేసి విరామం లేకుండా వికెట్లు తీసిన తీరు క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఇంతటి ఘనతలు ఉన్నప్పటికీ జాతీయ జట్టులో అవకాశాలు మాత్రం తక్కువగా వచ్చాయి. అయినప్పటికీ దేశవాళీ క్రికెట్‌లో వేల సంఖ్యలో వికెట్లు సాధించి యువతకు ప్రేరణగా నిలుస్తూ, శ్రీలంక క్రికెట్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు.

## ఐపీఎల్‌ను కాపీ కొడుతూ సంచలనం..




**ముంబై** టీ20 క్రికెట్‌లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ తరహాలోనే ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ కూడా కీలక మార్పులకు సిద్ధమైంది. ఇన్నాళ్లుగా లాటరీ విధానంలో ఆటగాళ్ల ఎంపిక కొనసాగించిన ఈ లీగ్ ఇకపై వేలం విధానాన్ని అమలు చేయనుంది. వచ్చే సీజన్ నుంచే ఆటగాళ్ల కొనుగోలు పూర్తిగా వేలం పద్ధతిలో జరగనుందని నిర్వాహకులు ప్రకటించారు. ఈ నిర్ణయంతో లీగ్‌లో పారదర్శకత పెరగడంతో పాటు పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2016 నుంచి లాటరీ విధానంలోనే ఆటగాళ్లను ఎంపిక చేసుకుంటున్న ఫ్రాంచైజీలు ఇకపై వేలం ద్వారా తమ జట్లను నిర్మించనున్నాయి. లీగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సల్మాన్ నసీర్ ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఈ మార్పుతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరుగుతుందని తెలిపారు. అలాగే ఫ్రాంచైజీల ఖర్చు పరిమితిని 1.3 మిలియన్ డాలర్ల నుంచి 1.6 మిలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు చెప్పారు. వేలం విధానంతో పాటు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే నిబంధనలలో కూడా మార్పులు చేశారు. ప్రతి జట్టు గరిష్టంగా నలుగురు ఆటగాళ్లను మాత్రమే నిలుపుకోవచ్చని నిర్ణయించారు. గతంలో ఎనిమిది మందిని అట్టిపెట్టుకునే అవకాశం ఉండేది. అలాగే మెంటర్, బ్రాండ్ అంబాసిడర్, రైట్ టు మ్యాచ్ నిబంధనలను కూడా రద్దు చేశారు. మార్చి 26 నుంచి పదకొండో సీజన్ ప్రారంభం కానుండగా, ఆలోపే వేలం ప్రక్రియను పూర్తిచేయనున్నారు. ప్రస్తుతం ఈ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ క్యాలండర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్ జట్లు పోటీపడుతున్నాయి. ఈ కొత్త విధానం అమలుతో పీఎస్‌ఎల్‌కు మరింత క్రేజ్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రో-కో మళ్లీ బరిలోకి దిగేదెప్పుడంటే..?



**హైదరాబాద్** టీమిండియా వెటరన్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్లకు వీడ్కోలు పలికి ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. న్యూజిలాండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2-1 తేడాతో ఓడిపోవడంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. ఈ సిరీస్‌లో రోహిత్ పెద్దగా రాణించలేకపోయినా, విరాట్ మాత్రం రెండు సెంచరీలతో ఆకట్టుకున్నాడు. అయితే జట్టు ఓటమికంటే ఎక్కువగా అభిమానులను వేధిస్తున్న ప్రశ్న ఒక్కటేడ రో-కో మళ్లీ ఎప్పుడు మైదానంలో కనిపిస్తారన్నదే. న్యూజిలాండ్ సిరీస్ పూర్తవడంతో రోహిత్, కోహ్లీకి దాదాపు 6 నెలల విరామం లభించనుంది. ప్రస్తుతం భారత్‌కు వన్డే సిరీస్ షెడ్యూల్ లేకపోవడంతో వీరిద్దరికీ విశ్రాంతి దొరకనుంది. టీ20 ప్రపంచకప్ 2026 సమీపిస్తున్న నేపథ్యంలో టీమిండియా మొత్తం దృష్టి ఆ టోర్నీపై కేంద్రీకృతమవుతోంది. ప్రపంచకప్‌కు ముందు న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్ జరగనుండగా, ఆ తర్వాత ఐపీఎల్ ప్రారంభం కానుంది. అందువల్ల అభిమానులు రోహిత్, విరాట్‌లను ముందుగా ఐపీఎల్‌లోనే చూడాల్సి ఉంటుంది. అంతర్జాతీయ మ్యాచ్‌ల విషయానికొస్తే రో-కో మళ్లీ జూన్ లేదా జులైలో బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఆ సమయంలో అఫ్గానిస్థాన్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఆ సిరీస్‌లో వీరిద్దరూ ఆడే అవకాశం ఉంది. అయితే యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలన్న నిర్ణయం తీసుకుంటే రోహిత్, కోహ్లీకి మరికొంత విశ్రాంతి కొనసాగవచ్చు. ఆ తర్వాత జరిగే ఇంగ్లండ్ పర్యటనలో మాత్రం రో-కో మళ్లీ బ్లూ జెర్సీలో కనిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

## సొంతగడ్డపై భారీ షాక్ సిరీస్ చేజారింది..



**ఇండోర్** భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత వన్డే సిరీస్‌లో టీమిండియాకు చేదు అనుభవం ఎదురైంది. ఇండోర్ హోల్కర్ స్టేడియంలో జరిగిన నిర్ణయాత్మక మూడో మ్యాచ్‌లో కివీస్ జట్టు 41 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1తో కైవసం చేసుకుంది. 2010 తర్వాత స్వదేశంలో వన్డే సిరీస్ కోల్పోవడం ఇది కేవలం ఐదోసారి కావడం విశేషం. ఈ పరాజయం భారత జట్టు ఎంపికలు, కెప్టెన్సీపై తీవ్ర చర్చకు దారితీసింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విమర్శలకు గురయ్యాయి. ఓటమిపై స్పందిస్తూ మేము ఎక్కడ తప్పు చేశామో తిరిగి చూసుకుని మెరుగుపడతామని చెప్పడం పాత డైలాగ్‌లా మారిందని అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిరీస్ 1-1గా ఉన్న సమయంలో ఫైనల్ మ్యాచ్‌లో ఇంత బలహీన ప్రదర్శన నిరాశ కలిగించిందని గిల్ కూడా అంగీకరించాడు. ఈ మ్యాచ్‌లో 338 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో విరాట్ కోహ్లీ అద్భుతంగా పోరాడాడు. 91 బంతుల్లో సెంచరీ సాధించి మరోసారి తన క్లాస్ చూపించాడు. వన్డేల్లో ఇది అతడి 54వ శతకం కావడం విశేషం. అయితే మిగతా బ్యాటర్లు నిలకడగా ఆడకపోవడంతో కోహ్లీ శ్రమ ఫలించలేదు. భారత్ 46 ఓవర్లలో 296 పరుగులకే ఆలౌట్ అయింది. ఓటమిలోనూ కొన్ని సానుకూలాంశాలు కనిపించాయి. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన హర్షిత్ రాణా ఒత్తిడిలో అర్ధశతకం బాది అందరినీ ఆకట్టుకున్నాడు. అలాగే తెలుగు యువకుడు నితీష్ కుమార్ రెడ్డి 53 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి భవిష్యత్తుకు ఆశలు రేకెత్తించాడు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం వల్ల వారికి మంచి అనుభవం వస్తుందని గిల్ పేర్కొన్నాడు. అయినప్పటికీ కీలక సమయాల్లో వరుసగా వికెట్లు కోల్పోవడం జట్టుకు భారీ నష్టంగా మారింది. న్యూజిలాండ్ లాంటి పటిష్టమైన జట్టు చేతిలో హోమ్ సిరీస్ ఓడిపోవడం సెలెక్టర్లకు హెచ్చరికగా మారింది. టాప్ ఆర్డర్ వైఫల్యం, బౌలింగ్‌లో అధిక పరుగులు ఇవ్వడం, స్పిన్నర్లపై ప్రత్యర్థి బ్యాటర్లు సులువుగా ఆధిపత్యం చూపడం వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రాబోయే ప్రపంచకప్‌కు ముందు ఈ లోపాలను సరిదిద్దుకోకపోతే భారత్‌కు కష్టాలు తప్పవని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## షూటింగ్‌లో చేదు అనుభవం..



**హైదరాబాద్** తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు దక్షిణాది సినీ ప్రపంచంలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పూజ హెగ్డే తాజాగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. తన కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించింది. ఆ అనుభవం ఇప్పటికీ తనను వెంటాడుతోందని పూజ భావోద్వేగంగా చెప్పింది. తన కెరీర్ మొదట్లోనే ఓ భారీ చిత్రంలో అవకాశం వచ్చిందని, ప్రముఖ హీరోతో నటించే ఛాన్స్ రావడంతో ఎంతో ఆనందంగా ఒప్పుకున్నానని ఆమె తెలిపింది. అయితే షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పూజ వివరించింది. తన అనుమతి లేకుండానే ఆ హీరో తన క్యారవాన్‌లోకి వచ్చాడని, అది తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని చెప్పింది. ఆ తర్వాత అతడు తనతో అసభ్యంగా ప్రవర్తించడంతో షాక్‌కు గురయ్యానని పేర్కొంది. ఆ పరిస్థితిని తట్టుకోలేక ఒక్కసారిగా అతడిని తోసి కొట్టానని, వెంటనే అతడు అక్కడి నుంచి వెళ్లిపోయాడని పూజ వెల్లడించింది. ఆ తర్వాత ఆ హీరోతో కలిసి నటించాలనే ఆసక్తి పూర్తిగా పోయిందని, తన సన్నివేశాలను డూప్‌తో చిత్రీకరించారని తెలిపింది. ఈ ఘటనలో తనతో అసభ్యంగా ప్రవర్తించిన హీరో ఎవరో మాత్రం పూజ పేరు చెప్పకుండా వదిలేయడంతో నెటిజన్లలో ఊహాగానాలు మొదలయ్యాయి. మహిళా నటులు ఎదుర్కొనే భద్రతా సమస్యలపై మరోసారి ఈ వ్యాఖ్యలు చర్చను రేపాయి. ప్రస్తుత చిత్రాల విషయానికి వస్తే పూజ హెగ్డే దళపతి విజయ్‌తో కలిసి జన నాయకన్ చిత్రంలో నటిస్తోంది. ఇది విజయ్ చివరి చిత్రమనే ప్రచారం జరుగుతుండగా సంక్రాంతి సీజన్‌లో విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. మొత్తంగా పూజ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ రంగంలో మహిళల గౌరవం, భద్రత అంశాలపై మరోసారి పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.

## హారర్ ఫాంటసీతో మెగా ప్రిన్స్ దుమ్ము లేపాడు..



**హైదరాబాద్** మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఫాంటసీ చిత్రం నుంచి తాజాగా విడుదలైన గ్లింప్స్ సినిమాపై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నాడు. గ్లింప్స్‌లో కనిపించిన ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో కామెడీ పండిస్తూ సత్య కనిపించగా, అదే సమయంలో హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. "వీడు మన కనకరాజు కాదమ్మీ" అనే డైలాగ్‌కు, "నేను తిరిగొచ్చేశా" అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సీన్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతానికి తమన్ స్వరాలు సమకూరుస్తుండగా, గతంలో వరుణ్ తేజ్ తో వచ్చిన హిట్ మ్యూజిక్ అభిమానులకు ఇప్పటికీ గుర్తుండడంతో ఈ సినిమాపై సంగీత పరంగానూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం షూటింగ్ వేగంగా సాగుతున్న ఈ చిత్రాన్ని సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ రాకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో బలమైన కమ్‌బ్యాక్ ఇస్తాడని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాల మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో ఓ ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందేమోనని సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

## బాక్సాఫీస్‌ను ఊపేస్తున్న మెగాస్టార్ దండయాత్ర..




**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి సంచలన చిత్రం మన శంకర వరప్రసాద్ గారు బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. కుటుంబ ప్రేక్షకులను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్ ఫుల్ ప్రదర్శనలతో రికార్డు వసూళ్లను నమోదు చేస్తోంది. తొలి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 292 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సినీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే జోరు కొనసాగితే అతి త్వరలోనే 300 కోట్ల క్లబ్‌లోకి ప్రవేశించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే ఈ చిత్రం స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, దర్శకుడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పెద్దగా పోటీ లేకపోవడంతో రాబోయే రోజుల్లో వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా కథానాయికగా నయనతార తనదైన ఆకర్షణతో కీలకంగా నిలిచింది. అన్ని వయసుల ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే అంశాలు సినిమాలో సమృద్ధిగా ఉన్నాయి. కామెడీ, భావోద్వేగాలు, మాస్ అంశాలను సమతూకంగా మేళవించిన తీరు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. సాహు గారపాటి, సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు తగ్గకపోవడంతో మేకర్స్ మరింత దూకుడు ప్రచార కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు. మొత్తంగా చూస్తే మెగాస్టార్ ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం నిలిచిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్‌కు 2026 ఏడాది ఆరంభంలోనే ఇది గోల్డెన్ స్టార్ట్‌గా మారిందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## టీవీ ప్రీమియర్‌కు సిద్ధమైన బ్లాక్‌బస్టర్ మిరాయ్..




**హైదరాబాద్** యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన భారీ విజువల్ ఫాంటసీ యాక్షన్ చిత్రం మిరాయ్ విడుదలైనప్పటి నుంచి సంచలన విజయాన్ని నమోదు చేసింది. థియేటర్లలో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించి తేజ సజ్జా కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. థియేట్రికల్ రన్ తర్వాత ఓటిటిలో కూడా మంచి స్పందన రావడంతో ఇప్పుడు టెలివిజన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తాజాగా మిరాయ్ టెలివిజన్ ప్రీమియర్ తేదీ ఖరారైంది. ఈ చిత్రం జనవరి 25న సాయంత్రం 5:30 గంటలకు స్టార్ మా ఛానెల్‌లో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది. ఇప్పటికే థియేటర్ మరియు డిజిటల్ వేదికల్లో మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా బుల్లితెరపై కూడా రికార్డులు సృష్టిస్తుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ చిత్రం కథనం నుంచి సాంకేతిక విలువల వరకు అన్ని విభాగాల్లో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ యోధుడి పాత్రలో తేజ సజ్జా ప్రదర్శన, శరీర భాష, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. భారీ విజువల్ గ్రాండియర్, అత్యాధునిక గ్రాఫిక్స్ పనితనం కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మంచు మనోజ్ కీలక పాత్రలో నటించి ప్రతినాయకుడిగా బలమైన ప్రభావం చూపించారు. హీరోయిన్‌గా రితికా నాయక్ భావోద్వేగాలను సహజంగా పండించారు. సంగీత దర్శకుడు గౌర హరి అందించిన నేపథ్య సంగీతం, పాటలు సినిమాకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తంగా భారీ యాక్షన్, ఫాంటసీ అంశాలతో రూపొందిన మిరాయ్ ఇప్పుడు బుల్లితెరపై మరోసారి కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com